క్లుప్తంగా

స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సమావేశం

మహదేవపూర్: మండల ప్రజపరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై ఎంపీపీ రాణిబాయి ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా స్వచ్ఛ సర్వేక్షణ్ కోఆర్డినేటర్ వెంకటేష్ హాజరై మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. గ్రామీణ పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై గ్రామ పంచాయతీలో రెండు నెలలకు ఒకసారి సమావేశం నిర్వహించాలన్నారు. ఎంపీడీఓ రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. జాతీయ ఉపాధిహామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం కోసం ఆసక్తి ఉన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. జాబ్‌కార్డు ఉండి ఐదు ఎకారల లోపు భూమి కలిగి ఉండాలని ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పండ్ల తోటలకు ప్రభుత్వం పూర్తి సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పలిమెల ఎంపీడీఓ ప్రకాశ్ రెడ్డి, ఎంపీఓ ప్రసాద్, ఏపీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



మల్హర్: మండలంలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన కూర తిరుపతికి రూ.44వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైయింది. దీంతో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్ సోమవారం లబ్ధిదారుడికి అందజేశారు. బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇన్‌చార్జ్, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు, భూపాలపల్లి జెడ్పీచైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్ ఆదేశాల మేరకు అందజేసినట్లు హరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మమత నర్సయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు రాములు, సడువలి, సత్తయ్య, సతీష్, మహేందర్‌రావు, మల్లయ్య, రవి పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



భూపాలపల్లి అర్బన్: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు12న నిర్వహించనున్న చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు దిల్షాద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం విరామ సమయంలో చలో హైదరబాద్ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. సీపీఎస్‌కి వ్యతిరేకంగా నిర్వహించే ఈ సభకు ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కారక్రమంలో నాయకులు మధుసూదన్, కిరణ్‌కుమార్, రఘునందన్ పాల్గొన్నారు.

కాటారం ఎస్సైగా అభినవ్



కాటారం: కాటారం నూతన ఎస్సైగా అభినవ్ సోమవారం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన శ్రీనివాస్ సాధారణ బదిలీల్లో భాగంగా వీఆర్‌పై జిల్లా కేంద్రానికి వెళ్లగా గణపూర్ ఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న అభినవ్ కాటారానికి బదిలీపై వచ్చారు. నూతన ఎస్సైకి సిబ్బంది స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

మహాసభకు తరలిరావాలి



కాటారం: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టులో హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభకు మాదిగలంతా తరలిరావాలని ఎమ్మార్పీఎస్ కాటారం మండల అధ్యక్షుడు మంథెన చిరంజీవి కోరారు. మండలంలోని అంకుషాపూర్, కొత్తపల్లి గ్రామాల్లో విశ్వరూప సభ సక్సెస్ కోసం సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ మండల కన్వీనర్ వస్తాద్, మండల ఇన్‌చార్జ్ చంద్రగిరి అశోక్, సతీశ్, సతీశ్, స్వామి, లింగయ్య, చంద్రయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



మహదేవపూర్: వీఆర్ఏలను వివిధ శాఖల్లో నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో వీఆర్ఏలు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. వీఆర్ఏల మండల అధ్యక్షుడు సమ్మయ్య, కార్యదర్శి బాలరాజు, శ్యాం, అనిల్, రాజేశ్వరి, వెంకటేష్ పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

భూపాలపల్లి అర్బన్: మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ భారత జాతీయ మహిళా సమాఖ్య, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళ సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా కార్యదర్శి కోరిమి సుగుణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ మాట్లాడుతూ.. అత్యాచారం చేసి చంపి వేసినటువంటి ఘటన యావత్ భారతదేశమే తలవంచుకునేలా ఉందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో మెతిన్, కుకి జాతుల మధ్య వివాదం సృష్టించింది బీజేపీనే అన్నారు. మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న సంఘటనలకు బీజేపీ ప్రభుత్వం బాధ్యత వహించి తప్పుకోవాలని రాష్ట్రపతి పాలన తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లావణ్య, వనిత, రాధిక, సంధ్య, సుమలత, పవన్, రజిత, మహేశ్వరి, రమేష్, యాకుబ్, తిరుపతి పాల్గొన్నారు.

కాళేశ్వరం: మణిపూర్‌లో జరిగిన ఘటనను నిరసిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను పలుగుల గ్రామంలో కాంగ్రెస్‌పార్టీ మహిళ నాయకులు శ్రీదేవి, సుగుణ, బండెల సత్తమ్మ ఆధ్వర్యంలో సోమవారం దహనం చేశారు. ఈ మసందర్భంగా మణిపూర్ ఘటనపై మోదీ మౌనంగా ఎందుకు ఉన్నాడని ప్రశ్నించారు. అధ్యక్షురాలు చకినారాపు సమ్మక్క, పూతల రజిత, అనుముల మీన, నిట్టూరి సుజాత, రాజేశ్వరి, సంధ్య, సునీత తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి అర్బన్: అంబేద్కర్ సెంటర్‌లో ప్రధాని దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు



కాటారంలో..



కాళేశ్వరం: పలుగులలో..

కాటారం: మణిపూర్ రాష్ట్రంలో మహిళలపై జరిగిన దాడి అమానుషం అని ఉపాధ్యాయల సంఘాల జిల్లా నాయకులు గడ్డం లక్ష్మయ్య, రమేశ్‌నాయక్, ప్రతాప్ పేర్కొన్నారు. మణిపూర్ సంఘటను ఖండిస్తూ మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఆర్‌యూపీపీ, ఎస్టీయూ, డీటీఎఫ్ జిల్లా, మండల స్థాయి ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. స్త్రీలపై జరిగిన దాడులను చూస్తూ ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయం అన్నారు. ప్రజలను, మహిళాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు చోద్యం చూస్తూ చర్యలకు వెనకాడటం సరికాదని పేర్కొన్నారు. మహిళలకు స్వేచ్ఛ కల్పించి పూర్తి స్థాయి రక్షణ చర్యలు చేపట్టాలని, దోషులను వెంటనే ఉరి తీయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సుమన్, రాజబాబు, అనిల్ కుమార్, సురేశ్, తిరుపతి, అశోక్, రవీందర్ నాయక్, వేణుగోపాల్, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ సీఎం రాజీనామా చేయాలి

టేకుమట్ల: మణిపూర్‌లో మహిళలపై జరిగిన దాడులకు పూర్తి బాధ్యత వహిస్తూ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారెపెల్లి మల్లేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు అంబేద్కర్ సెంటర్‌లో మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత మూడు నెలల్లో ఆదివాసీ, గిరిజన మహిళలపై జరుగుతున్న దాడులను ఖండించారు. మణిపూర్ మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వమే స్వార్థ, హత్యారాజకీయాలకు పాల్పడడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకునూరి జగన్, కసరవేని కుమార్ ఉన్నారు.

విద్యారంగ పరిరక్షణే పీఆర్‌టీయూ ధ్యేయం



సభ్యత్వ నమోదులో సంఘ నాయకులు

టేకుమట్ల(రేగొండ): విద్యారంగ పరిరక్షణే పీఆర్‌టీయూ ధ్యేయమని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు దుస్స సుధాకర్ అన్నారు. సోమవారం రేగొండ మండలంలోని పలు పాఠశాలల్లో పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంతో పాటు, ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పీఆర్‌టీయూ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సూదం సాంబమూర్తి, పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కామిడి సతీష్‌రెడ్డి, కుసుమ వెంకన్న, మండల కార్యదర్శి ఐత మహేందర్, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, కృష్ణ, శిరీషా, గిరిబాబు, బండి ప్రసాద్, దామోదర్, కుమారస్వామి, చక్రధర్, శిరీషా, రజిత, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కాటారం: మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ.. ఎంపీపీ పంతకాని సమ్మయ్య జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ భవేశ్‌మిశ్రాకు సోమవారం వినతిపత్రం అందజేశారు. భారీ వర్షాలకు తెగిన జాదారావుపేట రహదారికి మరమ్మతులు చేపట్టాలని, కాటారం 501, 418 సర్వే నంబర్‌లో భూములు కలిగిన రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ఖాళీలు భర్తీ చేయాలని, మండలంలో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సమస్యలను త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపీపీ తెలిపారు.



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎంపీపీ సమ్మయ్య

బాలలను పనిలో పెట్టుకోవద్దు

కాటారం: చిన్నారులను పనిలో పెట్టుకొని బాలకార్మికులుగా మారిస్తే చర్యలు తప్పవని ఆపరేషన్ ముస్కాన్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా కాటారం మండల కేంద్రంలోని పలు కిరాణం, వ్యాపార, వర్తక దుకాణాల్లో సోమవారం బాలకార్మికుల గుర్తింపు తనిఖీలు నిర్వహించి అవగాహన కల్పించారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లి చదువుకోవాలే తప్ప పనిలో ఉండవద్దన్నారు. బాలకార్మికుల నిర్మూలన, చిన్నారుల సంరక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని పేర్కొన్నారు. ఎక్కడైన బాలకార్మికులు, బెగ్గింగ్ చేసే చిన్నారులు ఉన్న ఆపరేషన్ ముస్కాన్ టీం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చిన్నారులకు ఏ సహాయం కావాలన్న 1098 చైల్డ్‌హెల్ప్‌లైన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్ ఏఎస్సై నాగయ్య, హెడ్‌కానిస్టేబుళ్లు వెంకటేశ్వరరావు, మోహన్‌రెడ్డి, ఉమెన్ కానిస్టేబుల్ రోజా, చైల్డ్‌లైన్ సభ్యులు సుప్రియ ఉన్నారు.



దుకాణాదారుడితో మాట్లాడుతున్న ఎస్సై

నాగారంలో వాటర్‌ప్లాంట్ ప్రారంభం



ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు

భూపాలపల్లి రూరల్: భూపాలపల్లి మండలంలోని నాగారం గ్రామంలోని కురుమ సంఘం కమ్యూనిటీ హాల్ వద్ద బాల వికాస ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్ ఆధ్వర్యంలో సోమవారం వాటర్‌ప్లాంట్‌ను ఆ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ కందుల ప్రతాప్‌రెడ్డి ప్రారంభించారు. శుద్ధమైన నీటిని ప్రతి ఒక్కరూ వినియోగించి ఆరోగ్యాలను కాపాడుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు బాల మోహన్, జాన్ ప్రసాద్, సర్పంచ్ రాజిరెడ్డి, ఎంపీటీసీ వినోదసాయికృష్ణ, కోప్షన్ మెంబర్ పాషా, వాటర్ ప్లాంట్ కమిటీ అధ్యక్షుడు కుమార్, సభ్యులు నీల సంపత్, యూసుఫ్, భూతం తిరుపతి, వార్డు మెంబర్లు జ్యోతర్మయి, శివారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత మంత్రి కేటీఆర్‌కే దక్కుతుందన్నారు. తెలంగాణ ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన ఘనత, భవిష్యత్ తెలంగాణ దిక్సూచి కేటీఆర్ అని కొనియాడారు. గోరికొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.

\- సాక్షి నెట్‌వర్క్



గోరికొత్తపల్లిలో కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే గండ్ర



పలిమెల: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



టేకుమట్లలో..



రేగొండలో..



చిట్యాలలో..



మల్హర్‌లో..

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

కాటారం: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు చేస్తున్న సెమ్మ సోమవారం కొనసాగింది. పారిశుద్ధ్య పనులకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులపై ఒత్తడి తగ్గించాలని ఎంపీఓ ఉపేంద్రయ్యకు కార్మికులు వినతిపత్రం అందజేశారు. గ్రామ పంచాయతీల్లో ప్రైవేటు వ్యక్తులతో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నామని డీపీఓ ఆశాలత ఇచ్చిన ప్రకటన సరైందికాదన్నారు. ప్రైవేటు వ్యక్తులతో పారిశుద్ధ్య పనులు చేయించినట్లు అధికారులు కేవలం ఫొటోలు తీపిస్తున్నారే తప్ప ఎక్కడ కూడా పనులు జరగడం లేదని పేర్కొన్నారు. పంచాయతీ కార్మికుల జేఏసీ జిల్లా నాయకులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేశ్, ఇనుగాల కొండయ్య, ఆత్కూరి రవి, దేవేందర్, రాజయ్య, సమ్మయ్య, కార్మికులు పాల్గొన్నారు.

చిట్యాల: గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె 19 రోజులు అవుతున్న కనీసం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండల అధ్యక్ష కార్యదర్శులు మ్యాదరి రాజేందర్, జిల్లెల కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జీపీ సిబ్బంది సమ్మె కొనసాగించారు. తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జీపీ సిబ్బంది మొగిలి, సతీష్, యుగేందర్, సమ్మక్క, సారక్క, భద్రయ్య, కరుణాకర్, రత్నాకర్, నరేష్, శంకర్, రాజయ్య పాల్గొన్నారు.



మహదేవపూర్: నిరసన తెలుపుతున్న కార్మికులు

మహాముత్తారం: తమ సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారానికి 19వ రోజు చేరింది. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మెలో పాల్గొని తమ డిమాండ్లను నెరవేర్చాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట పంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మె సోమవారం19వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. పంచాయతీ కార్మికులు చాలీచాలని జీతాలతో జీవనాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. క్యాతరాజు రాజయ్య, అబ్బు, మ్యాదరి రమేష్, జగన్నాథం, శ్రీరాం కృష్ణయ్య, చేలిక సురేష్ పాల్గొన్నారు.



కాటారం: ఎంపీఓకు వినతిపత్రం ఇస్తున్న సిబ్బంది

మహదేవపూర్: మండల కేంద్రంలో పంచాయతీల కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని సోమవారం ర్యాలీ నిర్వహించారు. ప్రధాన చౌరస్తా వద్ద ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. కాగా కార్మికుల సమ్మెలకు మద్దతూ తెలుపుతూ కుదురుపల్లి సర్పంచ్ కోట లక్ష్మిసమ్మయ్య అన్నదానం చేశారు.



మొగుళ్లపల్లిలో..



చిట్యాల: సమ్మెలో పాల్గొన్న జీపీ సిబ్బంది



మహాముత్తారంలో..

అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దు



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అరుణ్

పలిమెల: అనుమానితులకు ఆశ్రయం ఇవ్వొద్దని ఎస్సై అరుణ్ అన్నారు. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంలో భాగంగా సోమవారం మండలంలోని లెంకలగడ్డలో పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనంతరం ఎస్సై అరుణ్ గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామాల్లో అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. మావోయిస్టులకు సహకరించడం లేదా ఆశ్రయం కల్పించడం చట్టరీత్యా నేరమని ఇందుకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామస్తులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

యువత అన్ని రంగాల్లో రాణించాలి

మొగుళ్లపల్లి: యువత అన్నిరంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అమ్మగార్డెన్‌లో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి, భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా జీఎంఆర్ఎం ఆధ్వర్యంలో మండలంలోని యువతి యువకులకు ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ తరగతులు, అర్హులకు డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ట్రస్ట్ జనరల్ సెక్రటరీ గండ్ర గౌతమ్‌రెడ్డి మాట్లాడుతూ.. జీఎంఆర్ఎం ట్రస్టు ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఎంపీపీ యార సుజాతసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతిరావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

చిట్యాల: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావుపై బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా నాయకుడు ముకిరాల మధువంశీకృష్ణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఏలాంటి మచ్చలేని నాయకుడు, పేదల పక్షపాతి సత్యనారాయణరావుపై ఆరోపణలు చేయడం దయ్యాలు వేదాలు అల్లినట్లుందన్నారు. ప్రజల కోసం అనేక పోరాటలు చేసి వారి అభివృద్ధికి తోడ్పడుతున్న తమ నాయకుడిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వచ్చే ఎన్నికల్లో భూపాలపల్లిలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్, ఎంపీటీసీ అనిల్, కొత్తపేట సర్పంచ్ గజ్జి రవి, నాయకులు దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్, బుర్ర లక్ష్మన్, భద్రయ్య, నంద రాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ముకిరాల మధువంశీకృష్ణ

పరామర్శ

కాటారం: మండల కేంద్రానికి చెందిన గడ్డం వైకుంఠం ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. వైకుంఠం చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్రప్రసాద్, సీనియర్ నాయకులు అల్లెం లక్ష్మీనారాయణ, వేముల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న సునీల్‌రెడ్డి

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి : 9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
కె. సుధాకర్ (ACO) : 9177258410